క్లుప్తంగా

ముగిసిన మంచినీటి సహాయకుల శిక్షణ



ఊట్కూరు: మండల పరిషత్ భవనంలో కొనసాగుతున్న గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. రెండు రోజులుగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్ మంచినీటి సహాయకులకు శిక్షణ అందించారు. పైపులైన్ లీకేజీలు, నీటి సరఫరా, తాగునీటి శుద్ధి తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అశోక్, పరుశరాం, అరుంధతి, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

మరికల్: దశాబ్దాల నుంచి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఉద్యమాలు చేసిన తమగోడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాల్మీకి సంఘం మండల అధ్యక్షులు నర్సింహులు, నాయకులు చంద్రప్ప, రాములు, శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాల్మీకులకు న్యాయం చేసే పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందన్నారు.

చిన్నారులకు అవగాహన



మరికల్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ మోడల్ జూపార్క్ రూపొందించి చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు.. జూపార్క్‌లో ఉండే జంతువులు, వివిధ రకాల వృక్షాలు తదితర వనరులపై ఆమె పిల్లలకు అవగాహన కల్పించారు.

'కాకా'కు ఘన నివాళి



అమరచింత: ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకలను ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి పూల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికుల శ్రేయస్సు కోసం వెంకటస్వామి చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ నరసింహులు, యాదయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

మక్తల్: మండలానికి చెందిన అధ్యాపకురాలు కీశే. భూపని వెంకటమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని పడమటి శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద విశ్రాంతి పీఈటీ గోపాలం అన్నదానం నిర్వహించారు. రూప, దీప, శిల్ప, పుష్ప, రాము, రాజు, రవి, భాస్కర్, సిద్ధిలింగయ్య, మల్లికార్జున్, సుజాత, విద్యావతి, నర్సమ్మ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



గోల్డు మెడల్ సాధించిన గణేష్

ధన్వాడ: ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జిల్లా పరిషత్ పాఠశాల కోస్గిలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య అండర్-17లో హ్యాండ్ బాల్ పోటీలలో మండలంలోని కొండాపూర్ పాఠశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి గణేష్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టు తరుపున పాల్గొని గోల్డు మెడల్ సాధించినట్లు పీడీ డా.రామోహన్ తెలిపారు. జట్టు మొదటి స్థానం సాధించడంలో కీలక భూమిక ప్రదర్శించిన గణేష్‌కు ప్రిన్సిపల్ రాజారాం, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, పీఈటీ సుగుణాకర్ సంతోషం వ్యక్తం చేశారు.

అధ్వానంగా రోడ్డు

మాగనూర్: మండలంలోని వర్కూర్‌నుంచి నేరడగం గ్రామానికి వెళ్లే బీటీరోడ్డు అధ్వానంగా తయారైంది. గుంతల రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో గుంతలో నీరు నిలిచి అనేక ప్రమాదాలు సంబవించాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





అంబాభవాని మందిరంలో..



ధన్వాడలో అన్నపూర్ణ దేవిగా అమ్మవారు



నారాయణపేట మండలం శక్తిపీఠంలో..



మరికల్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పూజలందుకుంటున్న అమ్మవార్లు



అశోక్‌నగర్‌లో రంగనాయకి అలంకరణలో..

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకొని శనివారం జిల్లాలోని వివిధ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు కుంకుమార్చన చేశారు.

■ నారాయణపేట పట్టణంలోని శక్తిపీఠం, సింగారం గిరిపీఠం, బ్రాహ్మణ్‌వాడీ చౌడేశ్వరీ దేవి గుడి, లోకాయపల్లి లక్ష్మమ్మ ఆలయం, కోటకొండ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అన్నపూర్ణదేవిగా అలంకరించారు. అదేవిధంగా అంబాభవాని ఆలయంలో గాయత్రిదేవిగా, అశోక్‌నగర్ మాలలాంబిక ఆలయంలో రంగనాయకీదేవి అవతారంలో దర్శనమచ్చింది.

■ ధన్వాడ మండలంలోని మారుతినగర్ కాలనీలో అంబాభవాని ఆలయంలో అన్నపూర్ణదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

■ మక్తల్ పట్టణంలో కన్యకాపరమేశ్వరి ఆలయంలో గౌరిదేవిగా అలంకరించి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

■ మరికల్‌లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గాయత్రిదేవిగా దర్శనమివ్వగా భక్తులు పూజలు చేశారు. అనంతరం ఎస్‌ఐ మురళి అమ్మవారిని దర్శించుకున్నారు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సత్యానారాయణ, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్‌శెట్టి, శివ, అయ్యప్ప, వీరన్న, రవి పాల్గొన్నారు.

■ మద్దూరులోని స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మూడోరోజు అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి మోహన్‌రాజ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు శోభరాణి, గాయత్రి, అరుణకుమారి, రజిత, ఉమాదేవి, లతశ్రీ పాల్గొన్నారు.



మక్తల్‌లో కన్యాకపరమేశ్వరి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు



మద్దూర్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న మహిళలు



బిజ్వార్‌లో పూజలో పాల్గొన్న ఆదిత్య పరాశ్రీ



ధన్వాడలో పూజలు చేస్తున్న భక్తులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నారాయణపేట: జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 11కేవీ ఫీడర్ పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ -1 ఫీడర్ పరిధిలో చౌక్‌బజార్, దర్గా ఏరియా, కుమ్మరి వాడి, బహర్ పేట్, దామరగిద్ద రోడ్ ఏరియా వస్తాయన్నారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

ఆర్థిక సాయం అందజేత



ధన్వాడ: మండల కేంద్రానికి చెందిన బుడిద శ్రీనివాసులు, చాకలి భాస్కర్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఆర్థికంగా స్నేహితుడి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన 2007-08 బ్యాచ్ విద్యార్థులు వారి కుటుంబాలకు రూ.27వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

గ్రామ గ్రామాన బీజేపీకి ఆదరణ



నర్వ: బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్శితులైన గ్రామీణ యువత పల్లెల్లో గొప్ప ఆదరణ కల్పిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. దేశ భవిష్యత్ అంతా యువత మీదే ఆధారపడిందన్నారు. యువకులు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, మండల సభ్యత్వ కో-కన్వీనర్ డీజీ రవి, మండల నాయకులు విజయ్‌రాం, కతలప్ప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట: వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని లేనిపక్షంలో వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు వాహనదారులకు హెచ్చరించారు. శనివారం ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో, ఎర్రగుట్ట వద్ద పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు.. ఎస్‌ఐ మాట్లాడుతూ.. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. ఆర్‌సీ డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పనిసరిగా వేయించుకోవాలని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడపొద్దని, రాష్ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్లు వాహనాలు నడపొద్దని సూచించారు. ఎస్‌ఐతోపాటు శిక్షణ ఎస్‌ఐ గాయత్రి, పోలీసులు ఉన్నారు.

డీజే నిర్వాహకులను ఆదుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న డీజే నిర్వాహకులు

ఆత్మకూర్: చదివిన చదువుకు ఉద్యోగాలు లేక ఉపాధి కోసం డీజేలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం డీజేలను నిషేధించడంతో ఉపాధి లేకుండా పోతుందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం డీజే నిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చాంద్‌పాషకు అందచేశారు. రూ.లక్షలు ఖర్చు చేసి డీజేలను ఏర్పాటు చేసుకున్నామని, వాటిని ప్రభుత్వం నిషేధించడంతో ఉపాధి లేకుండా రోడ్డున పడుతామని వాపోయారు. రాష్ట్రప్రభుత్వం ఇతర వ్యాపారాలను చేసుకునేందుకు రూ.5 లక్షల రుణ సాయం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సురేష్, కృష్ణబాబు, గంగాధర్, మహేష్, అరుణ్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ శ్రీలత వృద్ధుల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బీపీ, షుగర్ ఉన్న వృద్ధులకు ఇంటి దగ్గర పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఏమైన ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే చికిత్సలకు వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శైలజ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులను మండలానికి మార్చాలి

దామరగిద్ద: గురుకులను మండల కేంద్రానికి మార్చి మండల అధికారుల పర్యవేక్షణ చేపట్టేలా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని బీజేపీ మండల నాయకుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. అదేవిధంగా కాన్‌కుర్తిని మండలంగా ప్రకటించాలని, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చినహామీలను అమలు చేయాలని కోరారు.

వీఆర్‌ఏల కుటుంబాలను ఆదుకోండి



ఆర్‌డీఓకు వినతిపత్రంఅందిస్తున్న వీఆర్‌ఏల వారసులు

అమరచింత: 55 నుంచి 61 ఏళ్ల వయస్సు ఉన్న వీఆర్‌ఏలను ప్రభుత్వం ఆదుకోవాలంటూ శనివారం ఆర్‌డీఓకు వినతిపత్రం అందించినట్లు ఆ సంఘం నాయకుడు రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం వీఆర్‌ఏల సర్దుబాటు కోసం తెచ్చిన జీఓ నంబర్లు 81, 85, 98ల వలన 55 నుంచి 61 సంవత్సరాల మధ్య వయస్సున్న వీఆర్‌ఏలకు చెందిన 2,500 కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా పదవీ విరమణ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్‌ఏల కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీమ్‌అర్జున్, ఆశమ్మ, లక్ష్మి, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్‌కు రూ. 2వేల కోట్లు కేటాయించాలి



సన్మానిస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

నర్వ: ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌కు రూ. 2వేల కోట్లు కేటాయించాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామంజనేయులుగౌడ్ అన్నారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను సంఘం నాయకులుతో కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. బడ్జెట్‌లో ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌కు భారీగా నిధులు కేటాయించి ఆర్థికంగా తోడ్పాటు అందించేలా కృషిచేయాలని ఆయనను కోరామన్నారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కో-శాధికారి రంగప్పయాదవ్, రాష్ట్ర కార్యదర్శి జనార్థన్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు అందజేయాలి..

మరికల్: బతుకమ్మ చీరలను ప్రభుత్వం పంపిణీ చేయాలని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రతి దసరాకు అనవాయితిగా గత ప్రభుత్వం ఇస్తున్న బతుకమ్మ చీరలను ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మహిళలపై చిన్నచూపు చూడటం సరికాదన్నారు. వెంటనే ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేసి మహిళలను గౌరవించాలని తెలిపారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..



ధన్వాడలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



నారాయణపేట శ్రీసాయి హనుమాన్ కాలనీలో..



నారాయణపేటలో..

నారాయణపేట రూరల్ : బతుకమ్మ వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నాల్గవరోజు వివిధ కాలనీలకు చెందిన మహిళలు, బతుకమ్మను వివిధ రకాల పూలతో తయారుచేసి వాటి చుట్టు బోడ్డెమ్మలు, నృత్యాలు చేశారు. అనంతరం కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం అన్నపూర్ణ, అడ్వకేట్ శివరాజ్, ప్రిన్సిపాల్స్ రామకృష్ణ, రాజేష్‌కుమార్, టీచర్లు పాల్గొన్నారు.

■ ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను వివిధ రకాల పూలతో తయారుచేసి వాటి చుట్టు బోడ్డెమ్మలు, నృత్యాలు చేశారు. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

■ మాగనూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బతుకమ్మ సంబరాలు కొనసాగుతున్నాయి. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. లెక్చరర్స్ బతుకమ్మను ఎలా పేర్చాలో స్పష్టంగా వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, లెక్చరర్స్ రేణుకా, గుండెరావు, ప్రదీప్, బాలరాజ్, ఆర్య, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో బతుకమ్మతో విద్యార్థులు

తప్పిన ప్రమాదం



మరికల్: అంబులెన్స్ కర్ణాటక బస్సు ఢీకొన్న ఘటనలో పెను ప్రమాదం తప్పింది. మక్తల్ మండలం కాచ్‌వార్‌కు చెందిన రవి అనే వ్యక్తి గడ్డి క్రిమి సంహకార మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రైవేట్ అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా శనివారం రాత్రి మరికల్ చౌరస్తాలో హైదరాబాద్ నుంచి యాదగిరి వెళ్తున్న కర్ణాటక బస్సు చౌరస్తాలో.. వేగంగా వచ్చిన అంబులెన్స్ అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది. అంబులెన్స్‌లో ఉన్న వారికి ఎలాంటి గాయలు కాకపోవడంతో అంత ఊపిరి పిల్చుకున్నారు. అంబులెన్స్ ముందుభాగం కొంతమేర దెబ్బతింది. కర్ణాటక బస్సు, అంబులెన్స్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉత్తమ హిందీ పండిట్‌గా సునీత

అమరచింత: పట్టణంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో హిందీ పండిత్‌గా విధులు నిర్వహిస్తున్న ఆత్మకూర్‌కు చెందిన బండారు సునీత ఉమ్మడి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును శనివారం మహబూబ్‌నగర్ డీఈఓ రవీందర్ చేతుల మీదుగా అందుకున్నారు. మహబూబ్‌నగర్‌లోని రాజీవ్ విద్యామిషన్ సమావేశ మందిరంలో జరిగిన అంతర్జాతయ ఉపాధ్యాయ దినోత్సవం, అహల్యాభాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సామాజిక సమరసత వేదిక నిర్వహించిన కార్యక్రమంలో బండారు సునీత అవార్డును అందుకున్నారు. ఉపధ్యాయురాలుగా గానే కాకుండా కవయిత్రిగా, రచయిత్రిగా, సామాజిక సేవకురాలిగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న బండారు సునీతను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సునీతకు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని పాఠశాల హెచ్‌ఎం కృష్ణవేణమ్మ తెలిపారు.